దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, మార్చి 11 : ప్రజల సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన 'ప్రజావాణి'లో అదనపు కలెక్టర్లు పర్మార్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి ఆయన ప్రజల నుంచి 90 దరఖాస్తులను స్వీకరించారు. కొడకండ్ల మండలం ఏడునూతలకు చెందిన పలువురు రైతులు బయ్యన్నవాగు రిజర్వాయర్ నిర్మాణం కోసం ఇచ్చిన 70 ఎకరాల భూమికి పరిహారం చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్లకు చెందిన పిన్నింటి చంద్రారెడ్డి, కర్రె సిద్ధులు, గూడ సిద్ధారెడ్డి, వంగ నర్సిరెడ్డి, చెప్పాల బుచ్చిరెడ్డి, జిట్టా రాములమ్మ, సిద్ధిరాములు, గుంజ సత్తయ్య గ్రామ కంఠం పరిధిలోని సర్వే నంబర్ 2లో 40 ఏళ్ల నుంచి పక్కా గృహాలు నిర్మించుకొని జీవిస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన మంత్రి అయిల మల్లయ్య ఈ భూమి తన దేనంటూ బెదిరిస్తున్నందున న్యాయం చేయాలని బాధితులు అర్జీ అందజేశారు. పాలకుర్తి మండలం విస్నూరుకు చెందిన జోగు కృష్ణ వారసత్వంగా తనకు వచ్చిన భూమికి పాస్ పుస్తకం ఇప్పించాలని అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి విచారణ జరపాలని అధికారులను కోరారు. తమ పరిధిలోని భూ సమస్యలపై వెంటనే విచారణ జరిపి పరిష్కరిస్తామని, కోర్టు పరిధిలోని వాటిపై బాధితులు కోర్టుకు వెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఆర్డీవో మొగులప్ప, డీఈవో కే రాము, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఇస్మాయిల్, సివిల్ సప్లై అధికారి రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ కేఆర్ లత, మత్స్యశాఖ అధికారి నాగులు, బీసీ సంక్షేమశాఖ అధికారి బీ రవీందర్, లేబర్ అధికారి కుమారస్వామి, డాక్టర్ సుగుణాకర్‌రాజు పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

జనగామ చౌరస్తా, మార్చి 11 : జిల్లాలో ఫుడ్ సేఫ్టీ చట్టం ఉల్లంఘించే హోటల్స్, వ్యాపార సంస్థలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఫుడ్ సేఫ్టీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పదార్థాల తయారీపై ఆధారపడిన వ్యాపార సంస్థలు, హోటల్స్, డెయిరీ ఫార్మ్స్, బేకరీలు, స్వీట్ షాపులు నిబంధనలు పాలించాలన్నారు. ఆహార పదార్థాలను విక్రయించే యజమానులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా జారీ చేసిన లైసెన్స్ కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. కల్తీ ఆహారం విక్రయించే షాపులపై చర్యలు తీసుకోవడానికి కలెక్టరేట్‌లో సెల్ ఫోన్ నంబర్ 9100105795కి వాట్సాప్ లేదా fssmutg@gmail.com కు ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని రోహిత్ సింగ్ తెలిపారు.

అగ్నిగుండాలు దాటుతున్న అర్చకులు, భక్తులు

స్వామివారి రథాన్ని ఊరేగిస్తున్న అర్చకులు, భక్తులు

క్షీరగిరిలో శివనామస్మరణ..

- సోమేశ్వరాలయంలో అగ్నిగుండాల ప్రవేశం
- నిప్పులపై నడిచిన అర్చకులు, భక్తులు
- పాలకుర్తిలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం

పాలకుర్తి, మార్చి 11 : 'ఓం నమఃశివాయ.. శంభో శివశంభో.. హరహర మహాదేవ శంభో శంకరా..' అంటూ భక్తులు క్షీరగిరి క్షేత్రంలో ఈశ్వరుడిని కొలిచారు. మండల కేంద్రంలోని స్వయం భూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అగ్నిగుండాల ప్రవేశం నిర్వహించారు. ముందుగా అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మంగళవాయిద్యాల మధ్య అగ్ని గుండం పైనుంచి నడుచుకుంటూ వెళ్లారు. భక్తులు కూడా నిప్పులపై ఓం నమః శివాయ.. అంటూ భక్తి పారవశ్యంతో నిప్పులగుండం పైనుంచి నడుచుకుంటూ వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి భాగం లక్ష్మీప్రసన్నకుమారి, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఎం రాములు, బీ శ్రీనివాస్, అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి రమేశ్ శర్మ, దేవగిరి సునిల్‌కుమార్, దేవగిరి అనిల్ కుమార్, మత్త గజం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం

ఐదు రోజుల పాటు పాలకుర్తిలో నిర్వహించిన సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యాయని ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి దాకా సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

జాతర నూతన కార్యవర్గ సభ్యులు

వానకొండయ్య జాతర నూతన కార్యవర్గం

దేవరుప్పుల, మార్చి 11: ఈ నెల 24న కాముడి పౌర్ణమితో మొదలై ఉగాదితో ముగిసే వానకొండయ్య లక్ష్మీనర్సింహస్వామి జాతర నిర్వహణకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలంలోని కడవెండి శివారులో ఉన్న ఈ గుట్టపై ప్రతి సంవత్సరం జాతర జరుగుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఆలయ అర్చకుడు బీట్కూరు సంపత్‌కుమారాచార్య, రంగాచారి, రాము, రాంబాబు, మహేందర్ నేతృత్వంలో కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా పెద్ది రమేశ్, ఉపాధ్యక్షుడిగా గంగరబోయిన మల్లయ్య, కార్యదర్శిగా బాషిపాక యాదగిరి, డైరెక్టర్లుగా ధరగాని శ్రీనివాస్, మైనాల రమేశ్, పోతలబోయిన వెంకన్న, జీడీ ఎల్లయ్య, గుమ్మడవెల్లి యాదగిరి, సుడిగెల కొమురయ్య, ఎండీ యాఖూ పాషా, జేరిపోతుల కిష్టయ్య, మూఢ వీరన్న, బానోత్ శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- 9వ రోజు 95.36 శాతం విద్యార్థులు హాజరు
- ఫస్టియర్‌లో 86 మంది, ఒకేషనల్‌లో 135 మంది గైర్హాజర్

జనగామ చౌరస్తా, మార్చి 11: ఇంటర్మీడియట్ థియరీ వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. 9వ రోజు సోమవారం జిల్లాలోని 18 పరీక్షా కేంద్రాల్లో ఫస్టియర్ విద్యార్థులకు ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ విభాగం విద్యార్థులు 3,396 మంది హాజరుకావాల్సి ఉండగా 3,310 మంది మాత్రమే పరీక్ష రాశారు. 86 మంది గైర్హాజర్ అయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,371 మంది హాజరుకావాల్సి ఉండగా 1,236 మంది పరీక్ష రాశారు. మిగతా 135 మంది గైర్హాజర్ అయ్యారు. జనరల్, ఒకేషనల్ విభాగం కలిపి ఫస్టియర్‌లో 95.36 హాజరుశాతం నమోదైంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనార్టీ రెసిడెన్షియల్, ఏబీవీ ఏ అండ్ బీ, ప్రెస్టన్ జూనియర్ కళాశాలను డీఐఈవో బైరి శ్రీనివాస్, నర్మెట ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనగామ తేజస్వీ జూనియర్ కళాశాలను డీఈసీ మెంబర్లు పరిశీలించారు. పాలకుర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, దేవరుప్పుల, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు తనిఖీ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మోడల్ జూనియర్ కళాశాలను టీఎస్‌బీఐఈ స్టేట్ అబ్జర్వర్ పరిశీలించారు. నర్మెట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడినట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు.

సాగునీటి కోసం నేడు బీఆర్ఎస్ ఆందోళన

దేవరుప్పుల, మార్చి 11: కష్టాల నుంచి రైతులను గట్టెక్కించి, పంట పొలాలకు సాగునీరు ఇవ్వాలనే డిమాండ్‌తో మంగళవారం మండల కేంద్రంలో 'రైతు గోస-నీళ్ల కోసం నిలదీత' అనే కార్యక్రమం చేపట్టామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాలతో మంగళవారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని చౌరస్తాలో పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని దయాకర్ కోరారు.

ఈ-కేవైసీ అప్‌డేట్ చేయించాలి : కలెక్టర్

జనగామ చౌరస్తా, మార్చి 11 : వంటగ్యాస్ సబ్సిడీ కోసం అర్హులైన వినియోగదారులు ఈ-కేవైసీని అప్‌డేట్ చేసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎంపీడీవో, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాపాలన సేవా కేంద్రాల్లో మహాలక్ష్మి పథకంలో వంటగ్యాస్ సబ్సిడీ పొందాలనుకునే వినియోగదారులు ఆధార్‌కార్డుతో ఈ-కేవైసీకి లింక్ చేసుకోవాలన్నారు. సీఎం ప్రజాదర్బార్ పెండింగ్ దరఖాస్తులను ఈ నెల 14వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో ఈ నెల 12న సాయంత్రం 5 గంటలకు మహిళా సదస్సు నిర్వహిస్తున్నందున జిల్లా నుంచి 1300 మంది మహిళలను ప్రత్యేక బస్సుల్లో తరలించాలని సూచించారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

లింగాలఘనపురం, మార్చి 11 : కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రజక కమ్యూనిటీ భవన నిర్మాణం ఆలస్యమవుతోందని రజక సంఘం నాయకులు ఆరోపించారు. ఈ విషయమై సోమవారం వారు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. లింగాలఘనపురంలో రజక కమ్యూనిటీ భవన నిర్మాణానికి గతేడాది మే 16న బండ్లగూడేనికి చెందిన కాంట్రాక్టర్ కే కుమారస్వామి ఒప్పందం చేయించుకున్నాడు. నేటికీ అతడు పనులు చేపట్టడంలేదని రజక సంఘం నాయకులు తెలిపారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాకు సోమవారం ఫిర్యా దు చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నాయకులు ఏదునూరి వీరన్న, నాగరాజు, శ్రీశైలం, భాస్కర్ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దేవయ్య

మున్నూరు కాపులను ప్రభుత్వం ఆదుకోవాలి

జనగామ చౌరస్తా, మార్చి 11 : మున్నూరు కాపులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు రూ.5 వేల కోట్ల నిధిని మంజూరు చేయాలని కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జనగామలోని ఓంసాయి గార్డెన్‌లో మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దేవయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి రూ.5 కోట్ల నిధుల చొప్పున బాలబాలికల హాస్టళ్లు నిర్మించాలన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా పార్లమెంట్ ఎన్నికలకన్నా ముందే కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పీ సారంగపాణి, మాజీ అధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి ఎన్ మహేందర్, పీ ప్రభాకర్‌రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాలకృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ శివ, మామిడి అశోక్, రాయుడు, లింగంపల్లి సత్యవర్ధన్, వీ రాజేందర్, కే చంద్రమౌళి, కృష్ణమూర్తి, శ్రీను, అశోక్, వెంకటేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తాం'

బచ్చన్నపేట, మార్చి 11 : పేదలందరికీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి నూకల బాల్‌రెడ్డి అన్నారు. పార్టీ మండల ఇన్‌చార్జిగా బాల్‌రెడ్డి నియమితులైన సందర్భంగా నాయకులు సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగాబాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఎంపీటీసీలు మసూద్, కోడూరి మహాత్మాచారీ, నిడిగొండ శ్రీనివాస్, క్రాంతికుమార్, నాయకులు కర్రె నరేశ్, ఆల్వాల ఎల్లయ్య, రమేశ్, అబ్బసాయిలు, రాజయ్య, ఆవదూత శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, దేవరకొండ రమేశ్, పెనుబెల్లి వెంకటేశ్వర్లు, చెరుకూరి శ్రీనివాస్, గందమల్ల కిష్టయ్య, స్వామి, గంగరబోయిన మహేందర్, కరుణాకర్‌రెడ్డి, జ్యోతి భాస్కర్, గణపురం నగేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు 'వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్'స్టాల్ ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 11 : వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్ స్టాల్‌ను మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ప్రారంభించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ రైల్వేలను బలోపేతం చేయడంలో భాగంగా ప్రధాని మోదీ రైల్వే స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నారన్నారు. వర్చువల్ పద్ధతిలో ఉదయం 8 గంటలకు స్టాల్స్‌ను ప్రారంభిస్తున్నారని వెల్లడించారు.

చెరువు, కుంటల లీజ్ రద్దు చేయాలి

జనగామ చౌరస్తా, మార్చి 11 : రాష్ట్రంలో కరువు ఛాయలు నెలకొని చెరువులు, కుంటల్లో నీరు అడుగంటినందున లీజ్‌ను రద్దు చేయాలని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జనగామలోని విజయ వేడుకల మందిరంలో మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు ఏర్పడి మత్స్య పరిశ్రమ తీవ్ర నష్టాల్లో ఉన్నందున ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. 2024కు సంబంధించి ఉచిత చేప/రొయ్య పిల్లలకు సొసైటీ ఖాతాల్లో నగదు జమ చేయాలని ఆయన కోరారు. 33 జిల్లాలకు వెంటనే మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు జరిపి, రాష్ట్ర ఫెడరేషన్‌కు కూడా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చనమోని శంకర్, నాయకులు కొప్పు పద్మ, ముఠా విజయ్ కుమార్, పగడాల నాగేశ్వరరావు, వెంకటేశ్, రాజు, దర్గయ్య, సత్యనారాయణ, దుర్గయ్య, బాలమణి, అరుణ పాల్గొన్నారు.

'ధరణి'లో భూ సమస్యల పరిష్కారం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 11 : ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 1 నుంచి 9 వరకు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ధరణి పోర్టల్‌లో భూ సమస్యలపై 193 దరఖాస్తులను పరిష్కరించి కలెక్టర్ ఆఫీస్‌కు పంపామన్నారు. మరో ఎనిమిది పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ..

రఘునాథపల్లి, మార్చి 11: మండల కేంద్రానికి చెందిన రజక సంఘం నాయకుడు మరుకుక్కల వెంకటయ్య(65) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం వెంకటయ్య నిర్వహించిన పోరాటాన్ని పలువురు గుర్తు చేశారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సంఘం మండల కార్యదర్శి మరికుక్కల సారయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు యామంకి శ్రీనివాస్, నాయకులు రాపర్తి సోమయ్య, మనోహర్, రాములు, యాదయ్య, మైలారం యాకయ్య తదితరులు ఉన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామలో కబడ్డీ ఆడుతున్న మహిళలు

జనగామ చౌరస్తా, మార్చి 11 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మహిళా, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం భరోసా కేంద్రాలతో పాటు షీ టీమ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం పలు రంగాల్లో విశేష సేవలందిస్తున్న మహిళలను కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్, జడ్పీ చైర్‌పర్సన్ గిరిబోయిన భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ జమునాలింగయ్య పాల్గొన్నారు.

13వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో..

జనగామ చౌరస్తా: అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని జనగామ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ గోపాలరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం 13వ వార్డు కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి రామిని హరీశ్ సహకారం అందించగా మహిళలకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మెడికల్ కళాశాలలోనూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం 187 మంది నర్సింగ్ ఆఫీసర్స్, ముగ్గురు నర్సింగ్ సూపరింటెండెంట్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు, డాక్టర్ అనురాధ, డాక్టర్ మోక్ష ప్రసన్న, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఖాజా షరీఫ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు పానుగంటి రాహెల, సుమలత, యాస్మిన్, అంగన్‌వాడీ టీచర్ రేణుక, ఆశవర్కర్లు సునీత, సుజాత పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు సన్మానం

చిల్పూరు : ముల్కనూరు మహిళా సహకార సంఘంలో అత్యధిక పాల ఉత్పత్తిదారులకు యాజమాన్యం తరపున బహుమతులు అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని మల్కాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో పాల ఉత్పత్తిదారులను ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన పోలెపల్లి ప్రేమలత ఈ ఆర్థిక సంవత్సరంలో 22,746 లీటర్ల పాలు పోసి రెండో స్థానంలో నిలువడంతో డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు గేదెలను పెంచి పాడిని పెంచాలన్నారు. పాలక మండలి సభ్యులు శోభారాణి, రమ, దేవి, రాజేశ్వరి, రజిత, పొన్నం సుజాత, నీరజ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలిని సన్మానిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

రేషన్ బియ్యం వాహనాన్ని సీజ్ చేసిన పోలీసులు

20 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

రఘునాథపల్లి, మార్చి 11: ప్రజాపంపిణీ వ్యవస్థకు చెందిన 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి, ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం ఆయన విలేకరులకు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శివలాల్‌తండాకు చెందిన గుగులోత్ సురేశ్ సోమవారం టాటాఏస్ వాహనంలో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్నాడు. మండల కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం వెలుగు చూసింది. గ్రామాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న సురేశ్ ఎక్కువ ధరకు రైస్‌మిల్లులో విక్రయిస్తున్నట్లు వెల్లడైందని ఎస్సై నరేశ్ తెలిపారు. రేషన్‌బియ్యం వాహనాన్ని సీజ్ చేసి సురేశ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. నిందితుడిపై కేసు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.

రాజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

నాయీబ్రాహ్మణులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

చిల్పూరు,మార్చి 11 : నాయీ బ్రాహ్మణులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పలువురు వక్తలు కోరారు. నాయీబ్రాహ్మణ ఉద్యోగుల పరపతి సంఘం హనుమకొండ, వరంగల్ ప్రతినిధుల సమావేశం సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ముత్యాల రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ 20 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన పరపతి సంఘం నేడు 200 మందికి విస్తరించిందన్నారు. అనంతరం ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఐదుగురు విద్యార్థులను మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్‌తో పాటు బీజేపీ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మూల జీవనాథం, రిటైడ్ ఆర్జేడీ నాగవెల్లి సాంబయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ చెన్న గోవర్ధన్, సింగపురం సాంబయ్య, జంపాల యుగంధర్, మేడిపెల్లి మురళీధర్ పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలి : సీపీఎం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 11 : ఎన్నికల బాండ్ల వివరాలను ఎస్‌బీఐ వెల్లడించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని శివునిపల్లి బ్రాంచి ముందు సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు కొడెపాక యాకయ్య మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినందున ఇందుకనుగుణంగా బ్యాంకు అధికారులు స్పందించాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గి ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించకుండా జాప్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడిస్తే బీజేపీ బండారం వెలుగు చూస్తుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్‌బీఐ చైర్మన్‌ను అరెస్ట్ చేయాలన్నారు. నాయకులు దైద రాములమ్మ, చిలుముల భాస్కర్, పిట్టల నగేశ్, వంగపండ్ల సోమయ్య, ఐలయ్య, గొడిశాల వెంకటేశ్, రాజు, రామచంద్రం, సుంచు రాములు, డీవైఎఫ్ఐ నాయకులు శాతపురం రవి, లింగనబోయిన శ్రీకాంత్, నీరటి సంపత్, పొలాసు సురేశ్, మనిష్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

పాస్టర్స్ ఫెలోషిప్ మండల కార్యవర్గం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 11 : పాస్టర్స్ ఫెలోషిప్ మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం శివునిపల్లి సువార్త బాపిస్టు చర్చిలో ఎన్నుకున్నారు. కేసీ జాన్ బన్నీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు బాధ్యులు వెల్లడించారు. అధ్యక్షుడిగా కందుకూరి దేవవరం, ఉపాధ్యక్షులుగా బీ సహోదర్, టెక్నా, కార్యదర్శిగా టీ ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ కనకం జాన్, కోశాధికారిగా ఫిలుప్పు, సహాయ కార్యదర్శిగా కే ఫిలుప్పు, కార్యవర్గ సభ్యులుగా కేఎస్